వనంలో జన సందడి

ఆదివారం కార్తీక వనభోజనాల సందడి
వివిధ కుల సంఘాల ఆధ్వర్యంలో నిర్వహణ
రోజంతా ఉల్లాసంగా.. ఉత్సాహంగా
మహిళలు, పిల్లలకు ఆటల పోటీలు

సత్తుపల్లి : కమ్మ వనసమారాధనలో మాట్లాడుతున్న మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

ఆర్యవైశ్యుల వనసమారాధనలో ఎమ్మెల్యేను సత్కరిస్తున్న ఆర్యవైశ్యులు

గౌడసంఘం ఆధ్వర్యంలో వనసమారాధనకు హాజరైన మహిళలు

ఎర్రుపాలెం : ఉసిరిచెట్టుకు పూజలు చేస్తున్న మహిళలు

వైరా టౌన్ : వన సమారాధనలో పాల్గొన్న జనం

తిరుమలాయపాలెం : ఆర్యవైశ్య సమారాదనలో పూజలు చేస్తున్న మహిళలు

కారేపల్లి : వనసమారాధనలో సందడి చేస్తున్న చిన్నారులు, మహిళలు

పెనుబల్లి : వనసమారాధనలో ఆటపాటలతో చిన్నారులు

సంహపక్తి భోజనాలు చేస్తున్న దృశ్యం

సత్తుపల్లి, నవంబర్ 24: కార్తీకమాసాన్ని పురస్కరించుకొని ఆదివారం సత్తుపల్లి పట్టణ శివారులోని వివిధ ప్రాంతాల్లో వివిధ సంఘాల ఆధ్వర్యంలో వనభోజనాలు ఏర్పాటు చేశారు. వేంసూరు రోడ్డులోని నీలాద్రి అర్బన్‌పార్క్‌లో కమ్మ సేవా సమితి ఆధ్వర్యంలో వనభోజనాలు ఏర్పాటు చేయగా, లలిత కుమారి హాస్పిటల్ రోడ్డులోని శ్రీవాణీ గురుకులం ప్రాంగణంలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో వన సమారాధన, మెట్టాంజనేయస్వామి ఆలయం సమీపంలో గౌడసంఘం ఆధ్వర్యంలో వనసమారాధన, వ్యవసాయ మార్కెట్ కార్యాలయం ఆవరణలో బ్రాహ్మణ సేవాసంఘం ఆధ్వర్యంలో వనభోజనాలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కమ్మ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వనసమారాధనకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, టీఎస్ఐడీసీ చైర్మన్ మువ్వా విజయబాబు పాల్గొన్నారు. ఆర్యవైశ్యసంఘం, గౌడసంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వనసమారాధనకు ఎమ్మెల్యే మట్టా రాగమయి దంపతులు హాజరయ్యారు.

ఎర్రుపాలెం, నవంబర్ 24: మండల పరిధిలోని జమలాపురం గ్రామంలోని మామిడితోటలో ఎర్రుపాలెం గ్రామ మున్నూరు కాపు కులస్తుల కార్తీక వనసమారాధన మహోత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు.

వైరాటౌన్, నవంబర్ 24: కమ్మజన సేవా సమితి సమాజాభివృద్ధికి పాటుపడాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. వైరా నియోజకవర్గ కేంద్రంలో కొల్లి వారి మామిడితోటలో కమ్మజన సేవా సమితి ఆధ్వర్యంలో కార్తీకమాస వన సమారాధన పూజలు ఘనంగా నిర్వహించారు. వన సమారాధనలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, రాష్ట్ర విత్త నాభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

వైరాటౌన్, నవంబర్ 24: వన భోజనాలు ఏర్పరచుకోవడం సమాజానికి ప్రజల ఐక్యతకి ప్రమాదకరమని తెలంగాణ ఉద్యమకారుల సంఘం టీయూఎస్ నాయకులు అన్నారు. అనంతరం సంఘ అధ్యక్షుడు షేక్ పాషా అధ్యక్షతన జరిగిన సభలో ప్రధాన కార్యదర్శి గౌరవరపు డేవిడ్ రాజు మాట్లాడారు.

తిరుమలాయపాలెం, నవంబర్ 24: మండలంలోని దమ్మాయిగూడెంలో ఆదివారం ఆర్యవైశ్యుల సమారాధన కార్యక్రమం జరిగింది. మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన ఆర్యవైశ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

కారేపల్లి, నవంబర్ 24: మండల పరిధిలోని కారేపల్లి క్రాస్‌రోడ్డు(రామలింగాపురం) గ్రామస్తులంతా కలిసి ఆదివారం వనసమారాధనకు వెళ్లారు. ఇల్లెందు- ఖమ్మం ప్రధాన రహదారి పక్కన మామిడితోటలోకి కుల మతాలకు అతీతంగా తరలివెళ్లి రోజంతా ఆనందంగా గడిపారు.

పెనుబల్లి, నవంబర్ 24: మండల పరిధిలోని పులిగొండం ప్రాజెక్టు వద్ద ఆదివారం ఆదివాసీ వనసమారాధన ఘనంగా జరిగింది. ఆదివాసీ కులస్తులు ఉదయాన్నే ప్రాజెక్టు వద్దకు వచ్చి ఆటపాటలతో చిన్నారుల నృత్యాలు, ఆదివాసీ సంప్రదాయ నృత్యాలు నిర్వహించారు. కాకా వెంకటేశ్వర్లు, కారా రామారావు, కాకా ప్రసాద్, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, బుజ్జి, సీతరాములు పాల్గొన్నారు.

డేటా ఎంట్రీను బాధ్యతగా నిర్వహించాలి

డేటా ఎంట్రీను పరిశీలిస్తున్న ఆర్డీవో రాజేంద్రగౌడ్

వేంసూరు, నవంబర్ 24: సమగ్ర కుటుంబ సర్వే డేటా ఎంట్రీ నిర్వహించే ఆపరేటర్లు బాధ్యతగా నిర్వహించాలని కల్లూరు ఆర్డీవో రాజేంద్ర గౌడ్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహిస్తున్న ఆన్‌లైన్ ప్రక్రియను ఆయన పరిశీలించారు. ఎటువంటి పొరపాట్లు జరుగకుండా అధికారుల పర్యవేక్షణలో నిర్వహించాలని, పరిమితికి మించి ఆపరేటర్లు ఆన్‌లైన్ చేసే అవకాశం ఇవ్వొవద్దని తెలిపారు. చిన్నచిన్న పొరపాట్లు ఉన్నట్లయితే సంబంధిత అధికారులు దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. కార్యక్రమంలో తమసీల్దార్ ఎం.ఎ.రాజు, తదితరులు పాల్గొన్నారు.

ఉకే అబ్బయ్య మృతి తీరని లోటు

ఖమ్మం, నవంబర్ 24 : ఇల్లెందు మాజీ ఎమ్మెల్యే ఊకే అబ్బయ్య మృతి పట్ల బీఆర్ఎస్ నాయకుడు, ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, ఖమ్మం మాజీ ఎంపీ నామా నాగేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య ఆదివారం వేర్వేరు ప్రకటనల్లో సంతాపం వ్యక్తం చేశారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని బూర్గంపహాడ్, ఇల్లెందు నియోజకవర్గాలకు ప్రాతినిధ్యం వహించిన అబ్బయ్య అతి పిన్న వయసులోనే అసెంబ్లీలో అడుగుపెట్టిన ఘనత సొంతం చేసుకున్నారని కొనియాడారు. శాసనసభలో గిరిజన, అణగారినవర్గాల గొంతుకగా నిలిచిన అబ్బయ్య మరణం తీరని లోటని అన్నారు. నిత్యం ప్రజల సమస్యల పరిష్కారానికి ఆయన ఎనలేని కృషిచేశారన్నారు. అబ్బయ్య కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.

రాష్ట్ర పబ్లిక్ ప్రాసిక్యూటర్ అసోసియేషన్ కార్యనిర్వహణ సభ్యుడిగా భద్రయ్య

మధిర, నవంబర్ 24: తెలంగాణ పబ్లిక్ ప్రాసిక్యూటర్ల అసోసియేషన్ తరపున జరిగిన ఎన్నికల్లో ఉమ్మడి ఖమ్మం జిల్లా నుంచి మధిరలో అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా విధులు నిర్వహిస్తున్న జన్ను భద్రయ్య కార్యనిర్వహణ సభ్యునిగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయనకు ఖమ్మం డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూటర్ బీ.కృష్ణమోహన్, సహచర ప్రాసిక్యూటర్స్, న్యాయవాదులు, మిత్రులు అభినందనలు తెలిపారు.

ఎన్‌సీసీలో చేరడం సేవా భావానికి నాంది
ఎన్‌సీసీ దినోత్సవంలో పాలేరు నవోదయ ప్రిన్సిపాల్

వందనం స్వీకరిస్తున్న ప్రిన్సిపాల్ శ్రీనివాసులు

కూసుమంచి, నవంబర్ 24: ఎన్‌సీసీ అంటే క్రమశిక్షణ అని, దానిని విద్యార్థి దశ నుంచి అలవరచు కోవడానికి విద్యార్థులు ముందుకు రావడం సేవా భావానికి బీజం వేసినట్లేనని పాలేరు జవహర్ నవదోయ విద్యాలయం ప్రిన్సిపాల్ శ్రీనివాసులు అన్నారు. కూసుమంచి మండలం పాలేరులోని విద్యాలయంలో ఆదివారం జరిగిన ఎన్‌సీసీ దినోత్సవంలో ఆయన మాట్లాడారు. విద్యతోపాటు సేవా భావాన్ని ఎన్‌సీసీ నేర్పుతుందని, క్యాడెట్లు యూనిటీ, డిసిప్లేన్ రెండు కళ్లుగా భావించాలని కోరారు. సమాజానికి ఉపయోగపడేలా ఎదగాలని కోరారు. అనంతరం ఎన్‌సీసీ జెండా ఎగురవేసి క్యాడెట్ల గౌరవ వందనాన్ని స్వీకరించారు. వెంకట్రావ్, ఎన్‌సీసీ ఆఫీసర్ లక్ష్మీప్రసాద్, కేర్ టేకర్ పీ. నరేశ్, సిబ్బంది పాల్గొన్నారు.

మిరాకిల్ మైండ్స్ స్కూల్ విద్యార్థుల విహారయాత్ర

విహారయాత్రలో కేరింతలు కొడుతున్న విద్యార్థులు

సత్తుపల్లిటౌన్, నవంబర్ 24: పట్టణ పరిధిలోని సిద్ధారంరోడ్డు సమీపంలో మిరాకిల్ మైండ్స్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థులకు శనివారం విహారయాత్ర ఏర్పాటు చేశారు. సత్తుపల్లికి సుమారు 60 కి.మీ. దూరంలో ఉన్న బూర్గంపహాడ్ సమీపంలో పాములేరు జలాశయాల్లో మిరాకిల్ మైండ్స్ విద్యార్థులు కోలాహలంగా చిందులు వేశారు. విహారయాత్రకు పాములేరులో ప్రత్యేక ఆకర్షణ కలిగి అడుగు లోతులో పారుతున్న విశాలమైన ఏరు, బీటలు బారిన ఇసుక దిమ్మలు, చుట్టుపక్కల పచ్చనిచెట్లు ఆహ్లాదకర వాతావరణంలో పిల్లలు సేదతీరారు. కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ ఇశ్రాయేలు, స్కూల్ డైరెక్టర్, ప్రిన్సిపాల్ ఎం.రత్నాకర్, టీచర్స్ వాణీ, ఆశ, పద్మ, మౌనిక, మురళీ పాల్గొన్నారు.

టీఎస్ సీపీఎస్ఈయూలో జిల్లాశాఖలో కీలక మార్పులు

ఖమ్మం ఎడ్యుకేషన్, నవంబర్ 24 : టీఎస్‌సీపీఎస్ ఈయూ ఖమ్మంజిల్లా శాఖలో కీలక మార్పులు చోటుచేసుకున్నాయి. ఆదివారం జరిగిన సంఘం కార్యవర్గ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శిగా చర్ల శ్రీనివాసరావు, కోశాధికారిగా గుగులోతు మోహన్‌ను నియమిస్తూ రాష్ట్ర ఈసీ నిర్ణయం తీసుకుంది. నూతనంగా ఎన్నికైన సభ్యులకు అభినందనలు తెలిపారు. సమావేశంలో రాష్ట్ర అధ్యక్షుడు గంగాపురం స్థితప్రజ్ఞ, కార్యదర్శి శ్రీకాంత్, జిల్లా అధ్యక్షుడు చంద్రకంటి శశిధర్ పాల్గొన్నారు.

అథ్లెటిక్స్, లాంగ్‌జంప్‌లో స్టేట్‌మీట్‌కి విద్యార్థుల ఎంపిక

లాంగ్‌జంప్‌లో స్టేట్ మీట్‌కి ఎంపికైన అలోక్

ఖమ్మం ఎడ్యుకేషన్, నవంబర్ 24 : నగరంలోని సర్దార్ పటేల్ స్టేడియంలో ఆదివారం జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీలు నిర్వహించారు. అండర్-8, అండర్-10, అండర్-12 కేటగిరిల్లో 100 మీటర్లు, 300 మీటర్లు, 400 మీటర్లు, లాంగ్‌జంప్‌లో పోటీలు నిర్వహించారు. జిల్లాస్థాయిలో ప్రథమ, ద్వితీయస్థానాల్లో నిలిచిన విద్యార్థులు డిసెంబర్ 1న మంచిర్యాలలో జరిగే స్టేట్‌మీట్‌కి ఎంపికైనట్లు అథ్లెటిక్స్ అసోసియేషన్ కార్యదర్శి షఫీ తెలిపారు. విద్యార్థులను కోచ్ గౌస్, అలీమ్ అభినందించారు.

బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలి

ఖమ్మం ఎడ్యుకేషన్, నవంబర్ 24 : బీసీలకు ఉద్యోగ, ఉపాధ్యాయుల ప్రమోషన్లలో రిజర్వేషన్లు కల్పించాలని బీసీ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సుంకర శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బీసీ ఉపాధ్యాయ సంఘం ఖమ్మం జిల్లాశాఖ ఆధ్వర్యంలో ఐఎంఏ ఫంక్షన్‌హాల్‌లో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వీస్‌లో ఉన్నత విద్య కోసం రెండు సంవత్సరాలు ఆన్‌డ్యూటీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. బకాయిపడిన నాలుగు డీఏలను వెంటనే విడుదల చేయాలని, పీఆర్‌సీ నివేదికను అమలుపర్చాలన్నారు. సమావేశంలో బీసీటీయూ నాయకులు జీ వీరప్ప, శ్రీకాంత్, కె శంకర్‌గౌడ్, వై గోపాలకృష్ణ, అరుణ, నాగమణి, సంగమేశ్వరరావు, శ్రీనివాస్, ఉమామహేశ్వరి, అచ్యుతరావు, ఉప్పలయ్య, శంకరయ్య, శంకర్ పాల్గొన్నారు.

ఘనంగా అయ్యప్పమాలధారుల ఇరుముడి

మధిర, నవంబర్ 24: 41 రోజుల దీక్ష చేపట్టిన మాలధారులు శబరిమలై వెళ్లుటకు ఆదివారం స్థానిక లడకబజార్‌లోని అయ్యప్పస్వామి ఆలయంలో అత్యంత వైభవంగా ఇరుముడి కార్యక్రమాన్ని నిర్వహించారు. లడకబజార్ అయ్యప్ప భక్తబృందం నేతృత్వంలో చెరుపల్లి శ్రీధర్‌గురుస్వామి ఆధ్వర్యంలో నిర్వహించిన ఇరుముడి కార్యక్రమంలో అత్యధిక సంఖ్యలో భక్తులు పాల్గొని అయ్యప్పస్వామి దీక్షాపరులకు పూలమాల సమర్పించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. శబరిమలై బయలుదేరిన అయ్యప్ప మాలధారుల ఇరుముడి కార్యక్రమంలో బంధుమిత్రులతో ఆలయ ప్రాంగణ కోలాహలంగా మారింది.

ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించాలి

మాట్లాడుతున్న జేవీ.నాగమల్లేశ్వరరావు

బోనకల్లు, నవంబర్ 24: టీఎస్ యూటీఎఫ్ మండల సమావేశం ఆదివారం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షుడు జే.వీ.నాగమల్లేశ్వరరావు మాట్లాడుతూ.. ఉపాధ్యాయ సమస్యల పరిష్కారంలో జరుగుతున్న జాప్యాన్ని నివారించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పెండింగ్‌లో ఉన్న వివిధ బిల్లులకు సంబంధించిన అమౌంట్‌ను రిలీజ్ చేయాలని, పదోతరగతి స్పాట్లో మూల్యాంకకు విధులు నిర్వహించిన ఉపాధ్యాయులకు రెమ్యూనరేషన్ విడుదల చేయాలని కోరారు.

మేమున్నాం అమ్మా.. అధైర్యపడొద్దు

హోంగార్డు తల్లికి ఎస్‌హెచ్‌వో రాజు భరోసా

నగదు అందజేస్తున్న ఎస్‌హెచ్‌వో ముష్కారాజ్

ఖమ్మం రూరల్, నవంబర్ 24: మీ కొడుకు ఏమీ కాదు.. మేమున్నాం.. అధైర్యపడొద్దు.. త్వరగానే కోలుకొని తిరిగి విధులు నిర్వహిస్తాడు.. బెంగపెట్టుకోకు.. అని ఓ హోంగార్డు తల్లికి పోలీస్‌స్టేషన్ హౌజ్ ఆఫీసర్(ఎస్‌హెచ్ఓ) భరోసా కల్పించిన ఘటన ఆదివారం మండలంలో వెలుగుచూసింది. ప్రత్యక్ష సాక్షులు తెలిపిన వివరాల ప్రకారం.. ముదిగొండ గ్రామానికి చెందిన బాణాల రామాచారి జిల్లా కేంద్రంలోని పోలీస్‌హెడ్‌క్వార్టర్‌లో హోంగార్డుగా విధులు నిర్వహిస్తున్నాడు. ఈ క్రమంలో ఉదయం ముదిగొండ నుంచి ఖమ్మం వెళ్తున్న సమయంలో వెంకటగిరి వద్ద లారీ అతివేగంగా వచ్చి రామాచారిని ఢీకొట్టింది. సమాచారం అందుకున్న రూరల్ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని క్షతగాత్రుడిని ఖమ్మం నగరంలోని ప్రైవేటు వైద్యశాలకు తరలించారు. అనంతరం స్వయంగా సీఐ ముష్కారాజ్ ఆసుపత్రికి వెళ్లి హోంగార్డును పరామర్శించారు. అక్కడే ఉన్న హోంగార్డు తల్లి వద్దకు వచ్చి ఆమెకు భరోసా కల్పించి తక్షణ సహాయంగా రూ.10వేలు సహాయం అందజేశారు.

బీఆర్ఎస్ నాయకుల నివాళి

ఎర్రుపాలెం, నవంబర్ 24: మండల పరిధిలోని వెంకటాపురం గ్రామానికి చెందిన స్వర్ణ నరసింహారావు(45) ఆదివారం అనారోగ్యంతో మృతిచెందారు. ఆయన మృతిపట్ల మధిర వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చావా రామకృష్ణ, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పంబి సాంబశివరావు, నాయకులు రామకోటేశ్వరరావు, శీలం కవిత, శ్రీనివాసరెడ్డి, వెంకటేశ్వరరావు, బ్రాహ్మీరెడ్డి, సింహాద్రి వెంకటేశ్వరరావు, వెంకటరెడ్డి, పలువురు సొసైటీ చైర్మన్లు, మాజీ ఎంపీటీసీలు, మాజీ సర్పంచ్‌లు, వివిధ హోదాల్లో ఉన్న రాజకీయ నాయకులు సంతాపం తెలిపారు. కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

మహిళ లపై హింసకు వ్యతిరేకంగా సదస్సు

కొణిజర్ల, నవంబర్ 24: అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఐద్వా ఆధ్వర్యంలో మండల పరిధలోని చిన్నగోపతిలో హింస వ్యతిరేక దినోత్సవం సందర్భంగా కురెల్లి సరోజిని అధ్యక్షతన ఆదివారం సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో ఐద్వా ఖమ్మం జిల్లా అధ్యక్షురాలు మెరుగు రమణ మాట్లాడుతూ.. పాలకులు మారినా మహిళలపై జరిగే హింసని అరికట్టలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

ప్రకటన

ఇందుమూలముగా నాక్షయింటు ఆయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **సత్తుపల్లి బ్రాంచ్** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపినస్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **మందలపు అజిత్**, S/o: **మందలపు రామకృష్ణ**, **వయస్సు:** 32సం॥లు, **నివాసం:** యరసానివారి బంజర, గూడూరు, వేంసూరు మండలం, ఖమ్మం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయం చుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, కైయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి 8 రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు.తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.

షెడ్యూలు ఆస్తి: జిల్లా రిజిస్ట్రార్ మరియు జిల్లా పరిషత్ ఖమ్మం, వేంసూరు మండల పరిషత్తు, సత్తుపల్లి సబ్ రిజిస్ట్రారు వారి ఇలాకా యరసానివారి బంజర గ్రామపంచాయితీ యరసాని బంజర, గూడూరు గ్రామ రెవిన్యూ రికార్డు రాళ్లా యరసానివారి బంజర గ్రామములోని నా స్వార్జితమై నా స్వాధీన యాజమాన్య అనుభవ హక్కుభక్తములో ఉన్న నివేశన స్థలము మింజుమలే విస్తీర్ణము : 362 చ॥గ॥ స్థలములో నా పేరుతో నిర్మించుకొన్న ఇంటి నెంబరు:1-34,**డాక్యుమెంట్**:2095/2024,Assessment No.34, నెంబరు గల ఆర్‌సీసీ బిల్డింగ్ 484 అ॥ (22x22=484) ఫ్లింత్ ఏరియా గల రెట్రిస్ మరియు బాత్‌రూమ్ 12 అ॥ (4x3=2), మంచినీటి పంపు, కరెంట్ సర్వీస్ కనెక్షన్ యుక్తముగా ఉన్న ఆస్తికి హద్దులు : **తూర్పు:** ఆర్‌ఎండ్ బి రోడ్డు ఆస్తికొలత : 65అ॥, **దక్షిణము** : మందలపు అర్జునరావు గారి ఇల్లు, ఆస్తికొలత : 50 అ॥, **పడమర:** నా స్వంత నివేశన స్థలము, ఆస్తికొలత : 65అ॥, **ఉత్తరము:** మందలపు వెంకటేశ్వరరావు గారి ఇల్లు, ఆస్తికొలత : 50 అ॥.

జి.హరేందర్ రెడ్డి
అడ్వకేట్, ఖమ్మం. సెల్ : 9848022542

ప్రకటన

ఇందుమూలముగా నాక్షయింటు ఆయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **సత్తుపల్లి బ్రాంచ్** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపినస్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **గుమ్మడి అనూష** W/o: **రాంబాబు**, **వయస్సు:** 22సం॥లు, **నివాసం:** ఇ.నెం. 6-10/2, విశ్వనాథపురం గ్రామం, కల్లూరు మండలం, ఖమ్మం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయం చుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, కైయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి 8 రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.

షెడ్యూలు ఆస్తి: ఖమ్మం జిల్లా రిజిస్ట్రార్, జిల్లా పరిషత్ ఖమ్మం, కల్లూరు సబ్ రిజిస్ట్రారు వారి ఆఫీస్ పరిధిలోని కల్లూరు మండల, ముచ్చారం గ్రామపంచాయితీ, ముచ్చారం రెవిన్యూ శివారు విశ్వనాథపురం గ్రామంలోని 6-19 (Assessment No.272) నెంబరు గల ఇంటికి సంబంధించి ప్రక్కన వున్న విస్తీర్ణము : 249-33 చ॥గ॥ ఇందు సమానమగు 208.48 చ॥మీ॥, **డాక్యుమెంట్** :1812/2024, ల భాళీ నివేశన స్థలమునకు హద్దులు : **తూర్పు:** నా స్వంత స్థలము & దారి, **పడమర** : గుమ్మడి రాంబాబు గారి ఇల్లు (ఇంటి నెం. 6-19), **ఉత్తరము** : గుమ్మడి రమేష్ గారి ఇల్లు, **దక్షిణము** : గుమ్మడి చిన్న సత్యనారాయణ గారి ఇల్లు.

జి.హరేందర్ రెడ్డి
అడ్వకేట్, ఖమ్మం. సెల్ : 9848022542

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
నమస్తే తెలంగాణ దినపత్రికలో
చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో
ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు
సెల్ : 9182777073
నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల
ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు
సెల్ : 9182777616

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

కూసుమంచి : 1974 నాటి పదో తరగతి విద్యార్థులు

మధిర : సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

మధిర/మధిర రూరల్, నవంబర్ 24: ప్రతిఒక్కరి జీవితంలో స్నేహితుల పాత్ర కీలకం, నేనున్నాను అంటూ ధైర్యం చెప్పేది ఒక స్నేహం.. ఆనందం, బాల్యం, స్మృతులు, కరచాలనాలు, చెమ్మగల్లిన కళ్లతో ఆలింగనాలు గురువుల మందలింపులు తలుచుకుంటూ ఒకసారి వయస్సు మరిచి పోయి చిన్నపిల్లల కేరింతలతో దేవాలయ ఆవరణం కోలాహలంగా మారింది. ఈ ప్రాంగణంలో అడుగు పెడుతూనే హోదాలను మరిచి ఒకరినొకరు ఆత్మీయంగా పలకరిస్తూ యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. 1996-98 ఇంటర్మీడియట్ మధిర ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదివిన పూర్వవిద్యార్థులు 26 సంవత్సరాల తర్వాత అందరూ ఒక చోట కలుసుకొని ఆనందంగా గడిపారు.

కూసుమంచి, నవంబర్ 24: పేదరికం, పంటలు పండని తీరు, కరువు కాటకాలు, విద్యుత్ కూడా లేని ఇండ్లు కిరసనాయిల్ బుడ్డీల కింద చదువులు, చినిగిన లాగులు, పాయింట్ ఎరుగని రోజులు.. రోజూ కర్రలతో కొట్టే ఉపాధ్యాయులు, ఇంట్రవెల్‌ల్లో రంగురంగుల పుల్ల ఐస్‌క్రీం.. మట్టిలో ఆటలు.. సీజనల్‌గా వచ్చే పండ్లు, కష్ట సుఖాలు పంచుకునే కుటుంబ సభ్యులు, స్నేహితులు.. ఇలా గడిపిన కాలం ఎంతో మధురం.. ఆ రోజులు మళ్లీ రావు.. అప్పటి చదువులే శ్రీ రామ రక్ష.. అంటూ 50 సంవత్సరాల క్రితం టెన్త్ పూర్తి చేసిన పూర్వ విద్యార్థులు ఆదివారం కూసుమంచిలో ఒకచోట కలుసుకొని ఆత్మీయంగా పలుకరించుకున్నారు. వెల్లంపల్లి శ్రీరామారావు ఉపాధ్యాయుడిని పూర్వ విద్యార్థులు సత్కరించారు. పాఠశాలలో అప్పటి చదువుకున్న గదులను కలియ దిరిగారు. 1974 బ్యాచ్‌కి చెందిన బెల్లంకొండ ఉపేందర్ విశ్రాంతి ఎస్సై అధ్యక్షతన జరిగిన ఆత్మీయ సమ్మేళనంలో పూర్వ విద్యార్థులు తాళూరి శంకర్‌రావు, సీహెచ్ వెంకటేశ్వరరావు, గడ్డం దశరథ, రామచంద్రయ్య, వహీద, వీరవెల్లి భాగ్యమ్మ, రాజమణి, యూసూఫ్, గౌస్ పాషా తదితరులు పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ మాజీ సర్పంచ్ మృతి

తిరుమలాయపాలెం, నవంబర్ 24: మండలంలోని తిరుమలాయపాలెం సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో సుబ్లేడు మాజీ సర్పంచ్ పోలెపొంగు సంజీవయ్య (57) దుర్మరణం చెందారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సంజీవులు రెండు రోజుల క్రితం బైక్‌పై ఖమ్మం నుంచి స్వగ్రామమైన సుబ్లేడు వెళ్తున్నాడు. తిరుమలాయపాలెం సమీపంలోకి వెళ్లగానే ముందు వెళ్తున్న లారీ డ్రైవర్ అకస్మికంగా బ్రేక్ వేయగా వెనుక వస్తున్న బైక్ అదుపుతప్పి వెళ్లి లారీ వెనుక భాగంలో ఢీకొంది. ఈ ప్రమాదంలో సంజీవులుకు తీవ్ర గాయాలయ్యాయి. ప్రాణాపాయ స్థితిలో ఉన్న అతన్ని హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చేర్పించగా చికిత్స పొందుతూ ఆదివారం మృతిచెందాడు. మృతుడికి ఇద్దరు కుమారులు రాజు, సాయి కుమార్ ఉన్నారు. భార్య వెంకటమ్మ ఆరేళ్ల క్రితం అనారోగ్యంతో మరణించింది. బీరోలు సొసైటీ చైర్మన్ రామసహాయం నరేష్‌రెడ్డి, పలువురు మాజీ సర్పంచ్‌లు, మాజీ ఎంపీటీసీలు పలు పార్టీల నాయకులు సంజీవులు భౌతిక ఘాయాన్ని సందర్శించి నివాళి అర్పించారు.

బేతుపల్లి కాలువపై వంతెన నిర్మించాలి

సత్తుపల్లిటౌన్, నవంబర్ 24: మండలంలోని గౌరీగూడెం-సిద్ధారం గ్రామాల మధ్య బేతుపల్లి వరద కాలువపై బ్రిడ్జి నిర్మించాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు జాజిరి శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం ఆ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో సిద్ధారం, గౌరిగూడెం గ్రామాల్లో సమస్యలపై సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా జాజిరి శ్రీనివాస్ మాట్లాడుతూ.. ప్రజ